



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మార్చి 01, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# 'స్వర్ణాంధ్ర-2047' దిశగా తొలి అడుగు



చంద్రబాబు 1990వ దశకంలోనే విజన్ 2020 డాక్యుమెంట్‌ను రూపొందించారు. అది సాకారమైంది. ఇప్పుడు... 2024లో 'స్వర్ణాంధ్ర 2047'కు శ్రీకారం చుట్టి రాష్ట్రాభివృద్ధికి మార్గనిర్దేశం చేశారు. స్థిరమైన వృద్ధిరేటు, తలసరి ఆదాయం పెంపు... అభివృద్ధి ఫలాలను అణగారిన వర్గాలకు అందించడం ద్వారా పేదరిక నిర్మూలనే దీని లక్ష్యం. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా మా ప్రభుత్వం పనులు మొదలుపెట్టింది.

- పయ్యావుల కేశవ్, ఆర్థిక మంత్రి

- రాష్ట్ర పునర్నిర్మాణం, ఆర్థిక వృద్ధి లక్ష్యం
- రూ.3.22 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యం
- మూలధన వ్యయానికి రెట్టింపు నిధులు
- 'సాగు' వృద్ధికి రూ.29 వేల కోట్లు
- 'తల్లికి వందనం' కోసం 9,400 కోట్లు
- 'అన్నదాత సుఖీభవ'కు కేటాయింపులు

2లో



## బీజేపీ దళిత వ్యతిరేకి

**షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్‌లో ఖాళీలను భర్తీ చేయాలి: రాహుల్ గాంధీ డిమాండ్**

న్యూఢిల్లీ: షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్‌లో కీలకమైన పోస్టులు ఖాళీగా ఉండడం పట్ల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,

- మిగతా 2వ పేజీలో



2లో

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అండ

**ప్రోత్సాహకాలపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం**

**నెలాఖరులో రూ.300 కోట్ల బకాయిల విడుదల: శ్రీధర్‌బాబు**



## పోసానికి 14 రోజుల రిమాండ్

- రాత్రి 9.30 నుంచి తెల్లవారుజాము వరకు వాదనలు
- పోసాని తరఫున వాదనలు వినిపించిన మాజీ ఏఏజీ పొన్నవోలు
- డిఫెన్స్ వాదనలతో ఏకీభవించిన మెజిస్ట్రేట్.. ఎట్టకేలకు 111 బీఎన్ఎస్ సెక్షన్ తొలగింపు
- ఇతరత్రా 15కు పైగా అక్రమ కేసులు.. అందుకే రిమాండ్
- రాజంపేట సబ్ జైలుకు తరలింపు.. కోర్టు వద్ద ఉత్కంఠ

రాయచోట: సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు. గురువారం రాత్రి 9 గంటలకు పోలీసులు కృష్ణ మురళిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. పదేళ్ల క్రితం నంది అవార్డును తిరస్కరిస్తూ పోసాని చేసిన వ్యాఖ్యలపై స్థానిక జనసేన నేత ఫిర్యాదు మేరకు ఆయనపై అక్రమ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోసాని తరఫున మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లను ప్రస్తావిస్తూ, ఈ సెక్షన్లు ఆయనకు వర్తించవని వివరించారు. సంబంధం

### జనాభా ప్రాతిపదికన
## లోక్‌సభ సీట్లు పెంచే కుట్ర

- దీంతో ఉత్తరాది రాష్ట్రాలకే భారీగా ప్రయోజనం
- దక్షిణాది ఓట్లతో పనిలేకుండా గెలవాలని ఎత్తుగడ
- జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికే శిక్ష
- ఇప్పటికే పన్నుల వాటాలో తెలంగాణకు అన్యాయం
- మేం రూపాయిస్తే 42 పైసలే వెనక్కి వస్తోంది
- బిహార్‌కు రూ.7.60, యూపీకి రూ.3 ఇస్తున్నారు
- మోదీ కుట్రను కచ్చితంగా తిప్పికొడతాం
- ఇతర భాషలను బలవంతంగా రుద్దితే ఊరుకోం
- విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్, : దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటు సీట్లను పెంచకుండా శిక్షించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అలా జరిగితే దక్షిణాది రాష్ట్రాల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దక్షిణాది సీట్లు తగ్గవంటూ అమిత్ షా చెబుతున్నారని, పెంచబోమన్న లాజిక్ అందులో కనబడుతోందని వ్యాఖ్యానించారు. ఉత్తరాది బీమారు(బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, యూపీ) రాష్ట్రాలకు సీట్లు పెంచుకుని, శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ పన్నాగం పన్నిందని ఆరోపించారు. కేంద్రం సూచనలు పాటిస్తూ

- మిగతా 2వ పేజీలో



## పక్కన తిరిగేవారిని కాదు.. పనిచేసేవారిని సిఫారసు చేయండి

- కేడర్‌తో అంతరం పెరుగుతోంది
- కార్యకర్తలను కాపాడుకోవాలి
- ఐదేళ్లు ఎన్ని హింసలు పెట్టినా, పాణాలు తీసినా పార్టీతోనే ఉన్నారు
- మహానాడుకల్లా పార్టీ కమిటీలు
- సమస్యలుంటే అంతర్గతంగానే చర్చించాలి.. వీధినపడకూడదు
- బడ్జెట్‌ను జనంలోకి తీసుకెళ్లాలి
- వివేకా హత్య రాజకీయాలకు కేస్ స్టడీ
  క్రిమినల్స్‌తో అప్రమత్తంగా ఉండాలి



అమరావతి: నామినేటెడ్ పదవులను మార్చి నెలాఖరులోగా భర్తీచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ కమిటీల ఏర్పాటు ప్రక్రియ మే నెలలో జరిగే మహానాడు నాటికి పూర్తవుతుందన్నారు. నామినేటెడ్ పదవులకు తమ పక్కన తిరిగే వారిని



## అవి మృతదేహాలు కావొచ్చు, కాకపోవచ్చు

**ఆ ప్రాంతాల్లో బురదమట్టిని తవ్వుతున్న మైనర్లు**
**అసత్య వార్తలను ప్రచారం చేస్తున్నారు.. నమ్మొద్దు**
**కార్మికుల గుర్తింపులో ప్రగతి ఉంటే చెప్తాం: కలెక్టర్**

హైదరాబాద్: శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రమాదంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆక్వా ఐ సోనార్ టెక్నాలజీ, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ (జీపీఆర్)తో టన్నెల్‌లో

# మహిళా జర్నలిస్ట్‌కు రు.14వేల ఆర్థిక సహాయం.. తోటి విలేకరుల చేయూత

## ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత





కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 28:మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల మృతి చెందారు.తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ తోటి విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్ లతో పాటు గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్,ఏంపల్లి పద్మారెడ్డి,వెంకట్,రామచంద్రమూర్తి,గంగి కృష్ణ,ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు,గుమ్మడి హరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్‌ని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు విశ్రమించవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం నమ్మకంగా పనిచేసిన వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని, మార్చి 10వ తేదీ లోపు జిల్లాల వారీగా ఇంఛార్జ్ మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు ఎక్కువ, తక్కువ అనే తారతమ్యాలు లేవని ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.

### బద్రీనాథ్: భారీగా విరిగిపడ్డ మంచుచరియలు.. చిక్కుకున్న కార్మికులు

గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ గాలింపు చర్యల్లో ఎస్‌డీఆర్ఎఫ్,ఎన్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. మంచు చరియలు కింద రోడ్డు నిర్మాణ కార్మికులు చిక్కుకున్నట్లు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఎక్స్ వేదికగా ధృవీకరించారు. మంచు చరియల కింద చిక్కుకున్న కార్మికులు సురక్షితంగా బయట పడాలని ప్రార్థించారు. చమోలి జిల్లా మనా గ్రామ సమీపంలో బోర్డర్ రోడ్డు ఆర్గనైజేషన్ (బ్రో) చేపడుతున్న నిర్మాణ పనులలో చాలా మంది కార్మికులు మంచు చరియల కింద చిక్కుకున్నారనే విచారకరమైన సమాచారం అందింది. నిర్మాణ కార్మికులను రక్షించేందుకు ఐటీబీపీ, బ్రో రెస్క్యూ బృందాలతో పాటు ఇతర రెస్క్యూ టీమ్‌లు సహాయక చర్యలను నిర్వహిస్తున్నాయి. కార్మికులందరూ సురక్షితంగా ఉండాలని నేను ఆ దేవుణ్ని ప్రార్థిస్తున్నట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# జనాభా ప్రాతిపదికన లోక్‌సభ సీట్లు పెంచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

జనాభాను నియంత్రించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్రను తప్పకుండా తిప్పికొడతామని ప్రకటించారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. డీలిమిటేషన్‌లో లోక్‌సభ సీట్లు తగ్గబోవని చెబుతున్న అమిత్‌షా దామాషా పద్ధతిలో ఎన్నిసీట్లు పెంచబోతున్నారో ఎందుకు చెప్పడం లేదని రేవంత్ ప్రశ్నించారు. లోక్‌సభ సీట్ల పెంపులో కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రాతిపదిక ఏమిటని అడిగారు. ఇప్పుడున్న సీట్ల దామాషానా? జనాభా దామాషానా? చెప్పకుండా తగ్గవంటూ స్పష్టత లేని సమాధానం అమిత్‌షా ఎలా ఇస్తారన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బీమారు రాష్ట్రాల సీట్లు పెంచుకుని, దక్షిణాది రాష్ట్రాల సీట్లు, ఓట్లతో పని లేకుండా శాశ్వతంగా అధికారంలో

**ఉండాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు.**

ఇది దేశంలో తీవ్రమైన సంక్షోభాన్ని సృష్టించబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సీట్ల దామాషా ప్రకారం 17 సీట్లకు ఇంకా 9 సీట్లు కలిసి మొత్తం 26 సీట్లు రావాలన్నారు. సీట్ల దామాషా కాదంటే 1971 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని సీట్ల పెంపును ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. గత యాభై ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించడంతో జనాభా బాగా తగ్గిందని చెప్పారు. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు పాటించకపోవడంతో జనాభా విపరీతంగా పెరిగిందన్నారు. ప్రస్తుత జనాభాను ప్రాతిపదికగా తీసుకొని, దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా, రాజకీయంగా నిర్వీర్యం చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దక్షిణాదిలో బీజేపీకి బలం లేనందున ఇక్కడి రాష్ట్రాలకు కేంద్రంలో న్యాయమైన వాటా ఇవ్వకూడదన్నదే ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే పన్నుల వాటాల్లో జనాభా తక్కువైన కారణంగా తెలంగాణ తీవ్రంగా నష్టపోతోందని చెప్పారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో రూపాయి పంపిస్తే రాష్ట్రానికి 42 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయని చెప్పారు. జనాభా, పేదరికం ఎక్కువగా ఉన్న కారణంగా బిహార్‌కు రూపాయికి 7.6 రూపాయలు, ఉత్తరప్రదేశ్‌కు రూపాయికి 3 రూపాయలు ఇస్తున్నారని ప్రస్తావించారు. భాష అనేది ఇష్టంతో నేర్చుకునేదని, బలవంతంగా ఏదైనా భాషను రుద్దాలని ప్రయత్నిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తెలంగాణలో నిర్బంధంగా తెలుగు భాషను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. జీవోలను కూడా తెలుగులో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలందరి మీద ఉందని చెప్పారు. ఈ ప్రాచీన భాషను కనుమరుగు చేసే ప్రయత్నాలను ఏ మాత్రం ఒప్పుకోబోమని స్పష్టం చేశారు. యూపీఎస్సీ పరీక్షలను తెలుగులో కూడా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ భాషలకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. వివిధ భాషలు, సంస్కృతుల సమ్మేళనమే భారత దేశమని, ఒక భాషను ఇతరులపై రుద్ది, రాజకీయ ప్రయోజనాలు పొందాలని ఎవరైనా చూస్తే ప్రజలు తిప్పికొడతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే వరంగల్ ఔటర్ రింగు రోడ్డు, విమానాశ్రయం ముందుకు కదిలాయని రేవంత్ చెప్పారు. కేసీఆర్ తన పదేళ్ల కాలంలో ఎప్పుడూ ఈ పని చేయలేదన్నారు. ఇలాంటి వాటి కోసమే పలుమార్లు ఢిల్లీకి వెళుతున్నామని చెప్పారు.

# గెలుపు ఓటములతో సంబంధం లేకుండా.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి పార్కులలోని సమస్యలు తెలుసుకున్న మధుయాష్కీ

ఎల్బీనగర్, 28 ఫిబ్రవరి: పార్కులలో వాకర్స్ కోసం మౌలిక సదుపాయాలు కల్పిస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలి పురం, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్లోని వివేకానంద పార్క్, అ భ్యుదయ నగర్ కాలనీ పార్క్, పోలీస్ స్టేషన్ వెనుక పార్కు లను కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి మధు యాష్కీ శుక్రవారం సందర్శించారు. ఎన్నికల ప్రచారాల సం దర్భంగా మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడిన ఆయన సమస్యలు పరిష్కరిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఈ క్రమంలో మధుయాష్కీ స్వయంగా వచ్చి ఆయా పార్కులలో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. వివేకానంద పార్కులో మూత్రశాలలు సరిగా లేవు అని, నూతనంగా నిర్మించిన వాటిని వినియోగించడం లేదని వివరించారు. సరిపడ నీరు లేకపోవడంతో మొక్కలకు నీరు పోయలేని పరి స్థితి ఉందన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య , ఏ ఏం హెచ్ వో నీలిమ తో మాట్లాడారు. వెంటనే నూతనంగా నిర్మించిన మరుగు దొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని మధుయాష్కీ సూచించారు. వాకింగ్ ట్రాక్ కు మరమ్మతులు చేయాలని సూచించారు. వర్షం నీరు బయటకు వెళ్లేలా, మొక్కలకు నీటి కోసం బోర్ రిపేర్ చేయించి సమస్య తీర్చాలని అధికారులకు సూచించారు. అభ్యుదయ నగర్ పార్కును సందర్శించిన మధుయాష్కి అక్కడ నూతనంగా మట్టితో కూడిన వాకింగ్ ట్రాక్, తదితరులు సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే రూ. 26 లక్షల రూపాయలు కోసం మంజూరయ్యాయని కాలనీవాసులకు తెలిపారు. వనస్థలి పురం పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పార్కును సందర్శించి సదు పాయాలు కల్పిస్తానని వాకర్స్ తో పేర్కొన్నారు. ఇప్పటికే రూ. 62లక్షలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. గెలుపోటము



లతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమై.. వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మధు యాష్కీ పేర్కొన్నారు. వనస్థలిపురం ఫేస్-2 కాలనీలోని బిఆర్కే పార్క్ స్థలాన్ని మధుయాష్కి గౌడ్ సందర్శించారు. సదరు పార్కు గ్రౌండ్లో ఆకతాయిలు రోజూ వచ్చి మద్యం సేవిస్తూ తమను ఇబ్బందుల గురి చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, బెదిరిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన మధు యాష్కీ వనస్థలిపురం ఇన్స్పెక్టర్ శ్రీనివాసును పిలిపించి కాలనీ వాసుల ముందే.. వారు ఎదుర్కొంటున్న సమస్యను వివరిం చారు. అంతేకాకుండా ఆయనే స్వయంగా పేపర్ పై ఫిర్యా దును రాసి ఇచ్చారు. ఈ విషయంపై వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి తోనూ మాట్లాడారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ డివిజన్లో అధ్యక్షులు మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, విద్యారెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉమేష్ గౌడ్ గణేష్ రెడ్డి, వినయ్ వినయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రతిష్టాత్మకమైన సైన్స్ ఈవెంట్‌లలో అత్తాపూర్ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28..... అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు శుక్రవారం తమ అకాడమిక్ ఎక్సలెన్స్, సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించే రెండు ప్రముఖ సైన్స్ ఈవెంట్‌లలో తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. 'రోబోటిక్ ఆర్మ్' అనే ప్రాజెక్టును డీఆర్డీఓ, ఏఈఎస్ఐ, కేఐవైఈ నిర్వహించిన కార్యక్రమంలో ప్రదర్శించారు. అక్కడ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఈ వేడుకలో 36,000 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు.స్కూల్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ కోడూరు, ఉపాధ్యాయులు అర్చన, సక్లైన్, విద్యార్థులు మణిసుదీప్, సాయి ప్రన్షు, కెఎల్ఎస్ సహస్ర, సర్వేష్ కృష్ణ, అక్షిత్‌లు తమ అత్యుత్తమ ప్రాజెక్ట్‌కి గుర్తింపు పొందారు.మరోవైపు రాజేంద్ర నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) నిర్వహించిన పోస్టర్ మేకింగ్, క్విజ్ పోటీల్లో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని తృతీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులు వారి విజ్ఞానం, నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి షాలీ ఉమ్మన్ వారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ విజయాలు అత్తాపూర్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ను ఇన్నోవేషన్, అకాడమిక్ ఎక్సలెన్స్ కేంద్రంగా మార్చాయని యాజమాన్యం చెప్పారు.




### సాంప్రదాయాల పేరుతో మూడ శ్వాసాలు పొందుతున్నాయి విద్యార్థులు శాస్త్రదృక్పథాన్ని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-( వార్త మిర్రర్) విద్యార్థుల్లో సరైన మౌలిక వసతులు లేక రానురాను శాస్త్ర దృక్పథం లోపిస్తుందని సరైన శాస్త్రీయత అలవర్చుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే భారతదేశం మరింత అభివృద్ధి చెందగలదని సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్సు దినోత్సవం పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక స్థానిక మిర్యాలగూడలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యు రాలు విజయకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సైన్స్ డే ఉత్సవాలలో పాల్గొని మాట్లా డారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో విద్యపై ఎక్కువగా ఖర్చు పెడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొం దించుకుంటుంటే సాంప్రదాయాల పేరుతో నానాటికీ మూఢ విశ్వాసాలు పెరుగు తున్నాయని మూఢ విశ్వాసాలు నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో పరిశోధన శాల లను నిర్మించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసినప్పుడే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. తదనంతరం జన విజ్ఞాన వేదిక నిర్వహించిన జీవ పరిణామం మనిషి పుట్టుక అనే వ్యాసరచనలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటో ప్రశంస పత్రాలు అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు జె.కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, చీదెళ్ల యాదయ్య, సాంస్కృతిక సారథి కళాకారులు ఆర్వి ప్రతాప్, సలాకర్, పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.




### కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలి: ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 28... తార్నాక డివిజన్ నఫీస్ గార్డెన్ లో తార్నాక డివిజన్ భూత్ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని రాత్రి నిర్వహించారు.ఈ కారి క్రమానికి ముఖ్య అతిథిగా కాంటెస్ట్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ ఇన్చార్జి ఆదం సంతోష్ కు మార్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేయాలని సూచించారు. నిత్యం నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ఎస్ యుఐ ఉపాధ్యక్షులు ఆదం సృజన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీడి అమర్నాథ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, కిషోర్ యాదవ్, శివన్న నాయకులు కిట్టు తో పాటు పలువురు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీని ప్రధానమంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు విశ్రమించవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం నమ్మకంగా పనిచేసిన వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని, మార్చి 10వ తేదీ లోపు జిల్లాల వారీగా ఇంఛార్జ్ మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు ఎక్కువ, తక్కువ అనే తారతమ్యాలు లేవని ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశామని తెలిపారు.



## మహిళా జర్నలిస్ట్ కు రు.14వేల ఆర్థిక సహాయం

### తోటి విలేకరుల చేయూత

### ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 28:మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్తారి ఇటీవల మృతి చెందారు.తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ తోటి విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్ లతో పాటు గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్,ఏంపల్లి పద్మారెడ్డి,వెంకట్,రామచంద్రమూర్తి,గంగి కృష్ణ,ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు,గుమ్మడి హరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు కడియాల రమేష్ కు ఆత్మీయ పరామర్శ

కాప్రా,వార్తా మిర్రర్,ఫిబ్రవరి 28:ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నమస్తే తెలంగాణ రిపోర్టర్ కాప్రా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కడియాల రమేష్ ను శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ దొమ్మాటి కిరణ్ లతో కలిసి జర్నలిస్టుల బృందం పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకొని యధావిధిగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు ప్రతినిధులు,సభ్యులు బెల్దే అశోక్,ఎంపల్లి పద్మా రెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్,జి.శ్రీనివాసరావు,గుమ్మడి రోజా రాణి,గంగి కృష్ణ, రామచంద్రమూర్తి,నిరంత గౌడ్,వెంకట్,కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఈసీఐఎల్ లో వాసవి మిత్ర మండలి అన్నదానం

కాప్రా,వార్తా మిర్రర్,ఫిబ్రవరి 28:వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ చేశారు. అన్నదాత పెద్ది నిఖిల్ గుప్త మౌనిక కుటుంబ సభ్యులకు వాసవి మాత ఆశీస్సులు ఉండాలని,అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కొండూరి విజయ,పడకంటి రామచందర్ గుప్తా లకు ఈనెల పించిని ముగ్గురికి 1000 రూపాయలు చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త,ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త,కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్త,కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్త,ఉపాధ్యక్షులు నంగునూర్ అశోక్ గుప్తా,వై వి యు నాగేశ్వరరావు గుప్తా,కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా, చందా సంతోష్ గుప్తా,అమర కృష్ణ గుప్తా,కార్యవర్గ సభ్యులు మిరియాల అరుణ్ కుమార్ గుప్తా,ఉప్పల ఆంజనేయులు గుప్తా,సభ్యులు రాయకంటి ముత్యాల గుప్తా,దిడిగం కైలాసం గుప్తా,పెద్ది నవీన్ గుప్తా,పెద్ది శ్రీనివాస్ గుప్త,కూర శ్రీనివాస్ గుప్తా,చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా,బుస్సా శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## పల్లె దావఖానా ను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్తా మిర్రర్,ఫిబ్రవరి 28:మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ హెచ్ బీ కాలనీ వార్డు కార్యాలయంలోని పల్లె దవాఖానను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం సందర్శించారు.పల్లె దవాఖాన లో వైద్య సేవలు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు బస్తీ,పల్లె దవాఖానాలు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ప్రతి రోజు 70 నుండి 80 ఓపీ సేవలు అందిస్తున్నామని అలాగే సుగర్,బీపి,ఫీవర్,కోల్డ్,కాఫ్ లకు వైద్యం అందిస్తు న్నామని, బుధవారం,శనివారం చిన్న పిల్లలకి టీకాలు వేయడం, ప్రెగ్నెన్సీ రెగ్యులర్ చెకప్ చేస్తూ ప్రసవాలకు వారు కోరిన దవాఖానకు సమన్వయం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ తార,స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,నిసార్ అహ్మద్ గోరి,దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

### యాదగిరిగుట్ట పంచ నరసింహస్వామి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాదితో 70 సంవత్సరాలు పూర్తి.





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. యాదగిరిగుట్ట ఆలయంలో నేటి నుంచి మార్చి 1 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మార్చి 7న ఎదుర్కోలు మహోత్సవం, 8న తిరు కళ్యాణోత్యవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మార్చి 9న దివ్యమైన రథోత్సవం బ్రహ్మోత్సవాలుమార్చి 9న దివ్య విమాన రథోత్సవం బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయంలో కళ్యాణాలు, హోమాలు, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చణ సేవలను రద్దు చేసినట్లు యాదగిరిగుట్ట ఆలయ అధికారులు తెలిపారు. కాగా, యాదగిరిగుట్టలో పంచనారసింహస్వామి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ ఏడాదితో 70 సంవత్సరాలు పూర్తవుతాయి అన్నారుఉగ్ర ,జ్వాల ,యోగ గండబిరుండ, శ్రీ లక్ష్మీ సమేత నరసింహుడిగాయాదాద్రిలో నరసింహస్వామి వారు ఉగ్ర, జాల్వ, యోగ, గండబేరుండ, శ్రీ లక్ష్మీ సమేత నరసింహుడిగా ఈ క్షేత్రంలో కొలువై ఉన్నారు. ఉగ్ర ఆకృతిలో వ్యాగ్ర రూపంలో భయాన్ని తొలగిస్తారు. బాధల నుంచి విముక్తి కలిగించే దయామయుడుగా అఖండ జ్యోతి స్వరూపంలో అభయం ఇస్తారు.కొలిచిన వారికి కొంగుబంగారమై గండబేరుండ రూపంలో దర్శనం ఇచ్చే స్వామి నమ్మి కొలిచిన వారికి కొంగు బంగారమై గండ బెరుండ రూపంలో దర్శనమిస్తారు. యోగ ముద్ర లో భక్తులకు మానసిక ప్రశాంతత కలిగిస్తూ యోగానంద నరసింహుడిగా పూజలు అందుకుంటారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అవకాశం ఉండటంతో అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం ఆలయ అధికారులు ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తుంది

# భూమిలేని పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

### మార్చి 6న పట్టణ పేదల సదస్సు ,ఇంటింటికి కరపత్రాల పంపిణీ

### సిపిఎం నల్లగొండ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని గ్రామీణ పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ పేదలకు వర్తింపచేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుశుక్రవారం నలగొండ పట్టణ విలీన పంచాయతీలైన అర్జాలబావి, చర్లపల్లి ప్రాంతాలలో మార్చి 6న జరుగు పట్టణ పేదల సదస్సు కరపత్రాన్ని విడుదల చేసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీల లో భాగంగా భూమిలేని పేద మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. భూమిలేని పేదలు గ్రామాల్లోనే పేదలు? పట్టణాల్లో ఉన్నవారు పేదలు కారా అని ప్రశ్నించారు. పట్టణాల్లో నివాసం ఉంటూ భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని సత్తయ్య డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి, విలీన శివారు ప్రాంత ప్రజలకు జీవనోపాధి కోసం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని విలీన పంచాయతీలు శివారు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న భూమిలేని పేదలందరూ మార్చి 6న దొడ్డి కొమరయ్య భవన్లో జరిగే పట్టణ పేదల సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గంజి నాగరాజు, బత్తుల వెంకటేశం, గౌరీదేవి మధుసూదన్, గంజి రాజేష్, సరస్వతి, ప్రమీల, రేణుక తదితరులు పాల్గొన్నారు.




## పేద ప్రజలకు అండగా వరల్డ్ విజన్ సేవలు కొనసాగాలి: బండారి

కాప్రా,వార్తా మిర్రర్,ఫిబ్రవరి 28:పేద ప్రజలకు అండగా వరల్డ్ విజన్ సేవలు కొనసాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద వారికి అండగా నిలుస్తున్న వరల్డ్ విజన్ చేస్తున్న సేవలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఆరోగ్య పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు.బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,సీసీఎస్ ప్రతినిధి ఎం పల్లి పద్మా రెడ్డి,శ్యామ్ సన్,ఎన్జీవో శ్యామల దేవి,రన్ అస్,బీ వీ కృష్ణ,నరేష్,బొల్లం జ్యోతి,నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





## బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### ఈ ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే శక్తిగా సైన్స్ కీలక పాత్ర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి జిల్లా భువనగిరి మండల పరిధిలో తాజ్ పూర్ (యు పి ఎస్) పాఠశాల ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన ఆశయం. ఆధునిక ప్రపంచంలో శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానం లేకుండా మనం జీవితాన్ని ఊహించుకోలేమని ఈ ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే శక్తిగా సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులు బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



## కుషాయిగూడలో మారుతి మిత్ర మండలి అన్నదానం

కాప్రా,వార్తా మిర్రర్,ఫిబ్రవరి 28:శ్రీ మారుతి మిత్రమండలి అమావాస్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో శుక్రవారం కుషాయిగూడ పోచమ్మ గుడి ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శివాంజనేయ దేవస్థాన చైర్మన్ ఘట్టమనేని సుబ్బారావు,పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ సంకురి శ్రీనివాస్ గౌడ్,మారుతి మిత్రమండలి అధ్యక్షులు గురుమంచి అశోక్ చారి,ప్రధాన కార్యదర్శి వరగంటి హనుమంతు కోశాధికారి మచ్చ బాబులు హాజరై అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అనురాధ గురు మంచి,విజయలక్ష్మి రావిరాల,లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు సురేష్ గౌడ్, గుంటి ఆంజనేయులు యాదవ్,గుర్రాల మల్లేష్,అల్లం దుర్గా సతీష్,కాసుల శ్రీకాంత్ గౌడ్,శీలం శ్రీనివాస్ యాదవ్,చిత్తుల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి దోషం తగలకుండా

### శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శాంతి పూజలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలోని పాత స్మశాన వాటికలో గోరీలను కూల్చడం,వలన గ్రామానికి ఎలాంటి దోషం లేకుండా ఉండాలి అని గ్రామ పెద్దలు, మరియు మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు, మరియు గ్రామ ప్రజలు,గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శాంతి పూజ చేయించడం జరిగింది గ్రామ ప్రజలు అందరూ బాగుండాలని గ్రామం లో హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జనగాం పాండు, నల్ల మాస సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి రాసాల మల్లేశం, మాజీ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుట్ట వీరేశం యాదవ్,దేవాదాయ కమిటీ చైర్మన్ రత్తపురం శ్రీనివాస్,వల్లపు సతీష్ యాదవ్,ఏడు మేకల మహేష్, జనగాం మహేష్, రాసాల శేఖర్, జక్కుల ఉప్పలయ్య, కొల్లోజీ వెంకటాచారి, రాచకొండ పాండు, రత్నపురం పురుషోత్తం, రాసాల శరత్, రత్నపురం బాలకృష్ణ,రసాల వీరయ్య, తదితరులు పాలుగోన్నారు.



## కూతురు వివాహానికి హాజరుకావాలని

### మిత్రులకు పెండ్లి శుభలేఖ అందించిన-వీరమల్ల నరసింహ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన వీరమల్ల నరసింహ గౌడ్-పద్మ కూతురు కావ్య శ్రీ (గౌతమి) వివాహం కిరణ్ కుమార్ గౌడ్ తో 06-03-2025 రోజున శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరుగు వివాహానికి హాజరుకావాలని, తన చిన్ననాటి మిత్రులైన, మాజీ యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలమెట్ల శ్రీహరి, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, తన మిత్రులకు వివాహ శు భలేఖను అందించారు వీరమల్ల నర్సింగ్ గౌడ్, వీరమల్ల ఆంజనేయులు గౌడ్ (స్టేట్ రౌడీ) ఈ కార్యక్రమంలో రమేష్ చారి, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## శంకర్‌పల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి: 28 (వార్త మిర్రర్ )

శంకర్‌పల్లి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం కోటి శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో గల కాళికామాత ఆలయంలో టైలరింగ్ సభ్యులంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డే ను జరుపుకుంటారని, టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు, గృహిణులకు ఉపాధి కల్పించే వృత్తి టైలరింగ్ అన్నారు. కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ, కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ, టైలరింగ్ చేసే ప్రతి ఒక్కరు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందే విదంగా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందాలని కోరారు. ఈ సందర్భంగా మండల, మున్సిపల్ టైలరింగ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జగన్, శివకుమార్, సతీష్, దేవరాజ్, యాదయ్య, బిక్షపతి, రాజు, శ్రీనివాస్, ప్రభు, వెంకట్రావు, మహేష్ కుమార్, రమేష్ కుమార్, సురేష్ కుమార్, పద్మయ్య, రాములు, రవి, ఆరిఫ్, సాదత్, టవర్ సతీష్, శంకర్, శ్రీను, ప్రసాద్, శ్రీరామ్, మదన్ ఉన్నారు.

## భారతదేశాన్ని శక్తివంతమైన విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దేది సైన్స్

### ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్.

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 28

భారతదేశాన్ని శక్తివంతమైన విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దేది సైన్స్ అని ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రగతి ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..నేషనల్ సైన్స్ డే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటామని, భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928లో చేసిన రామన్ ఎఫెక్ట్ అనే కీలక శాస్త్రీయ కనుగొన్నందుకు గౌరవార్థంగా ఏర్పాటు చేస్తారని, ఈ పరిశోధన వల్ల ఆయన 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారని, ఇది భారతీయ శాస్త్రానికి ఓ గొప్ప గౌరవమని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన సోలార్ సిస్టం, పిరియాడిక్ టేబుల్, మొయిలర్ చార్ట్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, సైన్సు ఉపాధ్యాయులు సామల్ల జ్యోత్స్న, అయిత శ్రీలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం పై ప్రయాగ్ రాజ్ కు...

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 28



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన తాటిపాముల రమేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపిపిఎస్ గోపాల్ రావు పేటలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 25 సాయంత్రం 6 గంటలకు ద్విచక్రవాహనంపై రాయికల్ నుండి మహ కుంభమేళలో శివరాత్రి పర్వదిన సందర్భంగా పుణ్య స్నానం చేసేందుకు బయలుదేరారు. 26న సాయంత్రం ప్రయాగ్ రాజ్ లోని సంఘం ఘట్ కు చేరుకున్నారు. తిరిగి శుక్రవారం ఉదయం రాయికల్ చేరుకున్నారు. సుమారు యాభై సంత్సరాల వయస్సు లో ద్విచక్ర వాహనంపై రెండున్నర రోజుల్లో 2 వేల కిలోమీటర్లు వెళ్లి రావడం విశేషం.



## యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు రైస్ మిల్లర్స్ అండగా ఉండాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ఫిబ్రవరి 28:-( వార్త మిర్రర్) యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలులో రైతులకు అండగా రైస్ మిల్లర్స్ అండగా ఉండాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైస్ మిలర్స్ తో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రతీ ఒక్క రైస్ మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లయన్స్ కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణచౌదరి,ఉపాధ్యక్షుడు ఘంటా అశోక్ రెడ్డి, సభ్యులు, రైస్ మిలర్లు పాల్గొన్నారు.



## శివాలయంలో ఘనంగా భజన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)ఫిబ్రవరి 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామ శివారులో గల శివాలయంలో శుక్రవారం రోజున శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని హనుమాన్ భజన మండలి అల్లిపూర్ వారి ఆధ్వర్యంలో ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ చైర్మన్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు హనుమాన్ భజన మండలి వారిని శాలువాలతో సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు అనుమల్ల మల్లేశం, సభ్యులు బండారి ముత్తయ్య, మిట్టపల్లి దామోదర్, ఎల్లేశ్వరం అశోక్, పొట్టవత్తిని నాగభూషణం, తోడేటి శేఖర్, సాగి వినోద్ రావు, ఏంభారీ మల్లేశం, వేణు రావు మరియు జగిత్యాల, చలిగల్ భజన పరులు, మహిళలు, పరిసర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వల్ల అన్ని కులాలు, వర్గాలకు మేలు జరుగుతుంది

### బీసీ కమిషన్- సభ్యులు సురేందర్

మిర్యాలగూడ ఫిబ్రవరి 28:- (వార్త మిర్రర్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేసిన సమగ్ర కుటుంబ సర్వే కుల గణన వల్ల రానున్న కాలంలో అన్ని కులాలు, వర్గాలకు మేలు, న్యాయం జరగనున్నదని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రానున్న గ్రామపంచాయతీ, ఎంపీటిసి, జడ్పిటీసి, మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కులగణన దోహద పడుతుందని ఆయన తెలిపారు. కులగణన సర్వేలో వివరాలు సమర్పించని కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆన్ లైన్ లో గాని ప్రత్యక్షంగా వివరాలు సమర్పించేందుకు ఈ నెల 14 నుండి 28వరకు అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. బిసి కమిషన్ చైర్మన్ జిల్లా కేంద్రాలలో, సభ్యులు మున్సిపాలిటీలు, మండల పరిషత్ లలో సర్వే గురించి సమీక్షించారని ఆయన అన్నారు. మునిసిపాలిటీ, మండలం సర్వేపై సమీక్ష మిర్యాలగూడ మున్సిపల్ సమావేశం హాలులో జరిగిన సమావేశంలో సమగ్ర కుటుంబ, కులగణనపై బిసి కమిషన్ సభ్యులు సురేందర్ మున్సిపల్, మండల పరిషత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలో 48 వార్డుల్లో చేసిన సర్వే వివరాలను మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ నివేదించారు.



అదేవిధంగా మండల పరిషత్ సర్వే నివేదికను ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ వివరించారు. అదేవిధంగా సర్వే ఫామ్స్ భద్ర పరిచినట్టు తెలిపారు. సర్వే వల్ల కులధృవీకరణ, రేషన్ కార్డుల, ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. సమావేశంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జి డిబిసిడబ్లు ఎండి.ఖాజా అలీ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఏబిసిడబ్లుఓ ఎస్తేరు, మున్సిపల్ డిఇఇ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. సురేందర్ ను జర్నలిస్టులు, బిసి సంఘాలు సన్మానించారు.

## వరంగల్ కొత్త ఎయిర్ పోర్టుకు కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది - శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :28 ...



తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించింది వరంగల్ రూపు రేఖలు మార్చేయనున్న మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర సర్కార్ ఉత్తర్వులు కూడా జారీ చేసింది, ఎయిర్ పోర్టు నిర్మాణానికి గాను 450 కోట్లు కేంద్ర సర్కార్ కేటాయించనుంది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మరియు లికేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్రం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రేవంత్ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోనూ కొత్త ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సైన్ స్క్వేర్ లో అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన చిన్నారులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 28

జగిత్యాల పట్టణం లోని న్యూ ఏ సీ ఇ హై స్కూల్ లోని పిల్లలు సైన్ స్క్వేర్ లో తమ టీచర్ బొద్దుల స్రవంతి ప్రోత్సహంతో శ్రీరామ మందిరాన్ని నిర్మించి తమ అభ్యుదయాన్ని చాటుకున్నారు. శ్రీరామ మందిరాన్ని ధర్మకోల్ సహాయంతో నిర్మించి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ నిర్మాణాన్ని చేసిన విద్యార్థులు మామిడాల సహస్రిక, సిరిపురపు దీక్షిత, మేదిని రాజేశ్వరి, చెక్కపల్లి మృణాళిక, పప్పు శెట్టి భవిష్య, బోధికాని రక్షిత వీరిని ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు అభినందించారు.



## సిపిఎం జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):మార్చి 1, 2 తేదీల్లో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను, ఈ సందర్భంగా 1వ తేదీన రాత్రి నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. శుక్రవారం పిల్లాయిపల్లి గ్రామంలో క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రము పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పేరుకపోయినా సమస్యలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న సాగు, తాగునీరు, ప్రాజెక్టులు, కాలువలు, మూసీ జల కాలుష్యం, బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ తో పాటు ఇతర ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాలు కల్పించాలని, భువనగిరి జిల్లా కేంద్రంలో డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని మార్చి నెల మొత్తం జిల్లా వ్యాప్తంగా పోరుబాట పేరుతో ఉద్యమాలు చేపట్టబోతున్నామని తెలియజేశారు. ఈ ఉద్యమాల గురించి పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న రాజకీయ క్లాసులలో చర్చిస్తామని అన్నారు.ఈ క్లాసులను మార్చి 1న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య , మార్చి 2వ తేదీన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ బోధిస్తారని ఈ క్లాసుల సందర్భం పురస్కరించుకొని మార్చి 1వ తేదీన రాత్రి 7 పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని ఈ బహిరంగ సభలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ గ్రామ ప్రజలు రంగయ్య, యాదయ్య, భూపాల్ రెడ్డి,బాబు, నర్సింహ, యాదయ్య,ఎల్లయ్య, సత్తయ్య , మల్లయ్య, కిష్టయ్య, నర్సమ్మ, బాలమ్మ, నాగమణి, మనోహర తదితరులు పాల్గొన్నారు. పత్తి బిక్షపతి సిపిఎం శాఖ కార్యదర్శి పిల్లాయిపల్లి



## కరాటే సాధనవల్ల ఆత్మస్థైర్యం పెంపొందుతుంది, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

సర్టిఫికెట్స్ అందజేసిన సినీ హీరో సుమన్ మిర్యాలగూడ, ఫిబ్రవరి 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ , సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సినీ హీరో, సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు సుమన్ కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్స్ సర్టిఫికేట్స్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు శారీరకంగా మానసికంగా చాలా చురుకుగా ఉంటారని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లకు కరాటే శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆత్మరక్షణ కోసం బాగా సహాయపడుతుందని అన్నారు. ఇలాంటి అద్భుత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మాస్టర్స్ కి కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కె. శంకర్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, ఎం. నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, గాయం ఉపేందర్ రెడ్డి, పి.శరత్, మాలి కాంతరెడ్డి, కరాటే మాస్టర్స్ బుడిద సైదులు, రామకృష్ణ నాయక్, ఎంఈఓ బాలునాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## విద్యార్థినిల, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఎదుర్కోటానికి కరాటే నేర్చుకోవాలి

### సినీ హీరో సుమన్

మిర్యాలగూడ ఫిబ్రవరి 28:- (వార్త మిర్రర్) మహిళలపై రోజు రోజుకు పెరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాల దృష్ట్యా ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. శుక్రవారం స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఇంట్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరాటెతో బలం, ధైర్యం వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో కరాటే ఒక గంట పాటు నేర్పే అవకాశం కల్పించాలని రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డిని కోరాల్సిందిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి విజ్ఞప్తి చేసినట్టు కోరుతామని ఆయన తెలిపారన్నారు. డ్రగ్స్ కు యువత బానిస కాకుండా చూడాలని ఇందుకు వారిని క్రీడలు, కరాటే తదితర అలవాటు చేయాలని ఆయన కోరారు. యువత దేశానికి సేవ చేసేలా తయారు కావాలని ఆయన కోరారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ఎం.నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, గోదాల జానకిరామ్ రెడ్డి, పి.శరత్, కరాటే మాస్టర్స్ బూడిద సైదులు, రామకృష్ణ నాయక్ లు పాల్గొన్నారు.



## వనస్థలిపురం భాష్యం స్కూల్లో విద్య, వైజ్ఞానిక( స్టీమ్) ప్రదర్శన

ఎల్బీనగర్,28 ఫిబ్రవరి:వనస్థలిపురం భాష్యం పాఠశాల విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ( స్టీమ్) ప్రదర్శన నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా భాష్యం హై స్కూల్, లిటిల్ చామ్స్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఆర్గానిక్ ఫామింగ్, ఆర్టిబిషల్ ఇంటెలిజెంట్, అపర్ణాడి, సైబర్ క్రైమ్స్, 21 సెంచరీ స్కిల్స్, చంద్రయాన్, మినీ మూవీ, సెల్ఫ్ రిలేవేన్స్ మొదలైన ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ సీఈవో చైతన్యలు మాట్లాడుతూ చక్కటి ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన జోనల్ ఇన్చార్జి అంకమ్మరావు విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలను సందర్శించి ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి అట్టి రంగాలలో వారిని ప్రోత్సహించ వచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, లిటిల్ చాంప్స్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం తక్షణ సమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ

అచ్చంపేట ఫిబ్రవరి 28 వార్త మిర్రర్ :పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని టెన్త్‌లో సాధించే మార్కులు, సబ్జెక్ట్ నైపుణ్యాలు భవితకు పునాదిగా నిలుస్తాయని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా లోని అమ్రాబాద్, పదర,వంగూర్,చారకొండ మండలాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను అందజేశారు. సందర్భంగా అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులుతమ స్వశక్తితో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించేలా సన్నద్ధం కావాలని విద్యార్థుల్లో వారి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటే వారు మరింత ఉన్నత విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు పదవ తరగతిపరీక్షల భయం పోవాలంటే విద్యార్థులు పక్కా ప్రణాళికతో సాధన చేయాలి అని మానసిక, శారీరకంగా దృఢంగా ఉంటేనే విద్యార్థులు ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ప్రతీ విద్యార్థి క్రమశిక్షణ పాటిస్తూ కృషి, పట్టుదలతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అవకాశాలను, సమ యాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరం గా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు అందరూ కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవునికి సహాయపడుతుందని ప్రశ్నించే తత్వం అందరిలో ఉండాలని అందరి కోసమే రూపొందించబడిందని ఆయన



అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్, ఉప్పునూతల యుటిఎఫ్ మండలాధ్యక్షులు మీసాల మల్లికార్జున్ చారకొండ మండల విద్యాధికారి ఆర్.ఝాన్సీరాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధార్థ మహదేవ్, బుచ్చిబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దశరథ,మల్లయ్య, మోతీలాల్,సాయి రమేష్, దేవి, మోతీలాల్, భానుప్రియ, మల్లికంభ, ప్రసాద్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బేడబుడగ సంఘాలకు ఎస్సీ వర్గీకరణలో 3 శాతం పెంచాలని... జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి





సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 28 : బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో బేడబుడగ సంఘాలకు ఎస్సీ వర్గీకరణలో

మూడు శాతం పెంచాలని కోరుతూ ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బేడబుడగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సరిపాటి వేణు మాట్లాడుతూ గతంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూన్నామని చెప్పారు. గత 4వ తేది రోజున వర్గీకరణ విషయంలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి మూడు విభాగాలుగా మార్చి ఎస్సీ వర్గీకరణ చేర్చారని గుర్తు చేశారు. ఈ గ్రూపులో 15 కులాలను చేరుస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారం వన్ పర్సెంట్ రిజర్వేషన్ కేటాయించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయంలో సంచార కులాలుగా వెనుకబడ్డ వారికి ప్రాధాన్యత ఇస్తూ వర్గీకరణ చేయాల్సిందిగా అదేవిధంగా రిజర్వేషన్ శాతం పెంచాల్సిందిగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ 15 కులాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన రెండు కులాలను ఏ కేటగిరిలో చేర్చడం జరిగిందన్నారు. ఏ కేటగిరిలో అభివృద్ధి చెందిన పంబాల, మన్నె కులాలను తొలగించి సుప్రీంకోర్టు ఏ రకంగా అయితే తీర్పించిందో అన్ని రంగాలలో వెనుకబడిన వారిని చేర్చి మూడు శాతం రిజర్వేషన్ శాతం పెంచాలని ఎస్సీ ఏకసభ్య కమిషన్ షమీం అక్తర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుశురాం, ప్రొఫెసర్ శివశంకర్, నల్గొండ జిల్లాకు సంబంధించిన పర్వతం ఆంజనేయులు, శిరీషాల స్వామి, కొండపల్లి యాదగిరి, రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్, ఉద్యోగ సంఘ నాయకులు కత్తి జనార్దన్, గగనం శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్ నగర్ కలాన్ పరిధిలోని 201/1' సర్వే నెంబర్ సంబంధించిన ప్లాట్లు, ఇంటి నిర్మాణదారులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావొద్దు

## త్వరలోనే తమ సమస్య పరిష్కారం అయితదని కాలనీ వాసులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్,28 ఫిబ్రవరి:గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూపులలో ప్రచారం అవుతున్న బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కలన్ 201/1 సర్వేనెంబర్ లో రిజిస్ట్రేషన్లు నిలిపి వేయాలని గుర్రం గూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నుంచి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు ఉత్తరం రావడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని కాలనీవాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మంగళవారం సంబంధిత డీ ఎఫ్ ఓ సుధాకర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి లకి ఫోన్ చేసి ఇట్టి ల్యాండ్ స్వరూపాన్ని వివరించి ఇది అటవీ భూమి కాదని, గతంలో హుడా లేఔట్ కోసం 77 ఎకరాలు ఫారెస్ట్ ఎన్ఓసి కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. అంతే కాకుండా 118 జీవో కింద కూడా ఇట్టి కాలనీ వాసులకు కన్వినియన్స్ డీడు లు కూడా ఇవ్వడం జరిగిందని వారికీ వివరించడం జరిగిందని చెప్పారు. రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణ కొరకు డీఎఫ్ఓ కి అడ్రెస్ చేస్తూ ఒక లెటర్ కూడా కాలనీ వాసులతో పంపుతున్నట్టు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి డీఎఫ్ఓ కి తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కలిసిన తరువాత ఎమ్మెల్యే సూచనల మేరకు శుక్రవారం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి నేతృత్వంలో కాలనీ సంక్షేమ సంఘము నాయకులను ఎమ్మెల్యే ఇచ్చిన లెటర్ తీసుకొని సైఫాబాద్ లోని అరణ్య భవన్ లో డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి ని కలిసి వారికీ సమస్యను వివరించారు.ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సమస్య తీవ్రతను గుర్తించిన డీఎఫ్ఓ సానుకూలంగా స్పందించి, రిజిస్ట్రేషన్స్ పునరుద్దరణ కొరకు తాను ఇంకొక లెటర్ ఫారెస్ట్ రేంజ్ అధికారికి మరియు వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కి రాస్తానని రెండు మూడు రోజులు ఓపిక పట్టాలని త్వరలో నే సమస్య తీరిపోతుందని కాలనీ వాసులకు డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కలిసిన కాలనీ సంక్షేమ సంగం నాయకులతో మాట్లాడుతూ కాలనీ వాసులు ఎవరు కూడా



ఆందోళన పడాల్సిన అవసరం లేదని 201/1 సర్వే నెంబర్ల లోని బి.యన్ రెడ్డి నగర్ , ఎస్ కే డి నగర్, శ్రీరామ నగర్ మరియు బి ఎన్ రెడ్డి నగర్ ఫేస్ 3 కాలనీలకు ఈ యొక్క కోర్ట్ కేసు వర్తించదని , కేవలం 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ పైనే ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో కేసు వేశారాని వివరించారు. కేసు వేయడం వలన సంబంధిత ఫారెస్ట్ అధికారులు అట్టి ల్యాండ్ అన్యాక్రాంతం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఫారెస్ట్ అధికారులు 201/1 రిజిస్ట్రేషన్ చేయ కూడదని సబ్ రిజిస్టర్ కి లేఖ రాస్తే సబ్ రిజిస్ట్రార్ 201/1 రిజిస్ట్రేషన్స్ నిలిపివేయడం జరిగిందని చెప్పారు . దీని వలన కాలనీ వాళ్లకు కలుగుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని డీఎఫ్ఓ, ఎఫ్ ఆర్ వో తో మాట్లాడి 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ వరకు మాత్రమే రిజిస్ట్రేషన్స్ ఆపి మిగతా కాలనీల్లో రిజిస్ట్రేషన్స్ పునరుద్దరించాలని డీఎఫ్ఓ ని కోరడం జరిగిందని, రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే కాలనీ వాసులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఎన్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఎస్ కే డి నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సెక్రటరీ సుధాకర్ రెడ్డి, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, బియన్ రెడ్డి నగర్ కాలనీ పోచమ్మ దేవి ఆలయం చైర్మన్ ప్రదీప్ రెడ్డి, కొత్త భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ చికెన్ మేళా.. ఎగబడిన జనం

## పది నిమిషాల్లోనే 250 కిలోల చికెన్ ఫ్రై, 25 వందల బాయిల్డ్ ఎగ్స్ ఖతం

## మేళా లో పాల్గొన్న పట్టణ ప్రముఖులు






భువనగిరి, ఫిబ్రవరి 28(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ భయం కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీంతో చికెన్, గుడ్లు కొనేవారు కరువై. మార్కెట్లు వెలవెల బోతున్నాయి. ఈ క్రమంలో జనాల్లో బర్డ్ ఫ్లూ భయాన్ని పోగొట్టేందుకు వెంకాబ్ వారి సహకారంతో బాబా చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో చికెన్ వ్యాపారులు కలిసి భువనగిరి పట్టణంలో పాత బస్టాండ్ లో చికెన్ సెంటర్ల యజమానులు ఫ్రీ చికెన్ మేళా నిర్వహించారు. జనాలకు చికెన్ ఫ్రై,ఉడికించిన గుడ్లను ఉచితంగా పంచారు. దీంతో జనాలు ఒక్కసారిగా ఎగబడ్డారు. దాదాపు 250కిలోల చికెన్ ఫ్రై, 25వందల బాయిల్డ్ ఎగ్స్ కేవలం 10 నిముషాల్లోనే అయి పోయాయి. అనంతరం పట్టణ ప్రముఖులు చికెన్ సెంటర్ యజమానులు మాట్లాడుతూ చికెన్, గుడ్లు బాగా ఉడికించి తినడం వలన బర్డ్ ఫ్లూరాదని, జనాలు భయపడాల్సిన పనిలేదని అహగాహన కల్పించారు. వారి ప్రయత్నాన్ని అధికారులు సైతం అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కదువు సోమయ్య , తంగేళ్లపల్లి రవికుమార్ , మాజీ కౌన్సిలర్ లు సలావుద్దీన్, కిరణ్ , శంకర్,జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇలియాజ్, వెంకాబ్ చికెన్ మార్కెట్ మేనేజర్ జయపాల్ రెడ్డి, దేవేందర్,షేక్ జహంగీర్, అబ్దుల్ మన్నన్, గౌస్, షానూర్, సాహెబ్, సమద్, సుజావుద్దీన్ పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేత

## విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

## లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ

దేవరకొండ ఫిబ్రవరి 28 వార్త మిర్రర్ బీ:::

విద్యతోపాటు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. దేవరకొండ మండలంలోని ముదిగొండ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు లబ్బర్లు చాకుమర్లు లయన్ నల్లమాద నారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థిలో దాగున్న విజ్ఞానాన్ని వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వాస్కుల సత్యనారాయణ, నల్ల మాద నారాయణరెడ్డి డాక్టర్ పి జె సామ్సన్ లక్మారపు మల్లయ్య నారాయణ సింగ్ ప్రధానోపాధ్యాయులు మాతృ నాయక్, ఉపాధ్యాయులు తౌరీర్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 28

ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జగిత్యాల జిల్లా డిఆర్డీవో రఘువరన్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న ఫారం ఫండ్, హరితవనాలు, నర్సరీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలను గ్రూపుల వారిగా పిలిచి మస్టర్ రోల్ కాల్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరి డిమాండ్ తీసుకొని పని కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో 50 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని పని ప్రదేశంలో కూలీలకు కనీస వసతులు కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవికాలం దృష్ట్యా పని ప్రదేశంలో త్రాగు నీరు, నీడతో పాటు అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. నర్సరీలలో మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, టెక్నికల్ అసిస్టెంట్ వీణారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కారోబార్ ప్రశాంత్, ఉపాధిహామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్బంగా బాలికలకు అల్పాహారం వితరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామోజీపేట గ్రామానికి చెందిన మహర్షి పుట్టినరోజు సందర్భంగా వినూతన ఆలోచనకు శ్రీకారం చుట్టారు. హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా అనుమల్ల రాజ్ కుమార్ కి సమాచారం ఇచ్చి సాయంత్రం జగిత్యాలలో భగిని నివేదిత బాలికల ఆవాసంకు వెళ్లి మిత్రుడు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మహర్షి భగిని నివేదిత ఆవాసం చిన్నారుల చేత పుట్టినరోజు శుభాకాంక్షలు అందుకోవడం జరిగింది అనంతరం చిన్నారులకు అల్పహారం వితరణ చేయడం జరిగింది.



# యం.యల్.సి కల్వకుంట్ల కవిత ని మర్యాదపూర్వకంగా కలిసిన అర్కల కామేష్ రెడ్డి,

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :28 ...

శుక్రవారం బి.ఆర్.యస్ పార్టీ యం.యల్.సి కల్వకుంట్ల కవిత ని వారి స్వగృహములలో మర్యాదపూర్వకంగా కలిసిన మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, షేర్ రమణ్, అవినాష్, శివ తదితరులు పాల్గొన్నారు.